# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి హేయమైన చర్య.





### దాడి చేసిన న్యాయవాదిని దేశ ద్రోహిగ పరిగణించి, కఠినంగా శిక్షించాలి. పప్పుల వెంకన్న(108).

తొలి సమయంఇనుగుర్తి, అక్టోబర్14:భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడిని ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న(108)తీవ్రంగా ఖండించినారు. దాడికి యత్నించిన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఇనుగుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న (108) ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. న్యాయవాది చిత్రపటానికి నిప్పంటించి, ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసినారు. దాడికి పాల్పడిన న్యాయవాది ఆర్ఎస్ఎస్ వాది అని వస్తున్న వార్తల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ స్పందించాలని కోరారు. ప్రధాన న్యాయమూర్తి పై దాడిని రాజ్యాంగంపై దాడిగా వర్ణించిన వ్యక్తి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న (108). రాజ్యాంగాన్ని గౌరవించే ప్రజాస్వామ్యవాదులు, లౌకిక శక్తులు ఈ దాడిని ఖండించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సిజెఐ గవాయ్ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్న న్యాయవేత్త. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తున్న ఆయనపై మతోన్మాదుల దాడి దళితుల, వెనుకబడిన వర్గాలపై ఉన్న ద్వేషానికి ప్రతీక. దేశ ప్రజాస్వామ్య పునాదులను కాపాడే ప్రతి పౌరుడు దీనిపై స్పందించాలని అన్నారు. న్యాయవాదికి ఉరిశిక్ష పడే వరకు తమ పోరాటం కొనసాగుతుందని పప్పుల వెంకన్న(108)స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘము ప్రధాన కార్యదర్శి మంకాళి సలీమ్, రాష్ట్ర మరియు జిల్లా నాయకులు గుజ్జునూరి బాబురావు, బేతమల్ల చంద్రయ్య, గుజ్జునూరి వెంకన్న, గండు నాగన్న, పప్పుల వెంకన్న (టీచర్),చిన్నాల కట్టయ్య, అయ్యగారి పల్లి మాజీ సర్పంచ్, మామిడి శోభన్, లాలు తండా మాజీ సర్పంచ్ రామన్న, మామిడి జనార్ధన్, నాగిల్లి వెంకన్న నాగెల్లి సుధీర్, చీదురు రాము,దుంపల సందీప్, వెంకటేశ్వర్లు, పప్పుల యాకయ్య, పసునూరి జంపయ్య, జాటోత్ రాంజీ, సూర్య నాయక్, బేతమల్ల మధు, ఎర్రం విజయ్, పసునూరి శ్రీకాంత్, ఇసంపల్లి జానీ , దేవులపల్లి (చిన్న ) వెంకన్న, నాగేల్లి అమర్, ఓరుగంటి రామస్వామి, ఓరుగంటి రాములు , శీలల ఉప్పలయ్య , చిట్టిమల్ల అశోక్, చీదురు హరీష్, రాజీవ్, ఎర్రం ఐలయ్య , గుజ్జునూరి వినయ్, బత్తుల కిరణ్, పప్పుల అనిల్, నాగెల్లి మనోహర్, నాగెల్లి భాను ప్రసాద్, నాగెల్లి సాయికిరణ్, పప్పుల జస్వంత్, బేతమల్ల మనోహర్, బందెల రోహిత్ తదితరులు పాల్గొన్నారు

## హలో బిసి..చలో రాజ్ భవన్..



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 14బీసీ రిజర్వేషన్ల సాధనకై.. ఈ నెల23 న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.బిసి పొలిటికల్ జేఏసీ మదనపురం మండల అధ్యక్షులు బి మహేందర్ నాయుడు ఈనెల 23 తారీకు బిసి రిజర్వేషన్ల సాధనకై చలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని బిసి పొలిటికల్ జేఏసి మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు పిలుపునిచ్చారు.

కేంద్ర ప్రభుత్వం 9 షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు పెంచి ఉంటే న్యాయపరమైన ఉండేది కాదన్నారు బిసి రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదని అన్నారు. పార్టీలకతీతంగా కుల సంఘాలు అతీతంగా ప్రతి ఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, చెలిమిల రాములు గౌడ్, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు గట్టు యాదవ్ పరామర్శ.



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 14 వనపర్తి పట్టణం లో 14వ వార్డ్ బి.ఆర్.ఎస్ నాయకులు అశోక్ గారి తండ్రి రామచంద్రయ్య చారి మరణించారు.అదేవిధంగా 24వ వార్డ్ మున్సిపల్ లైన్ మెన్ వెంకటేష్ అనారోగ్యంతో మరణించారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ పార్థీవ దేహాలకు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. గట్టు యాదవ్,పలుస రమేష్ గౌడ్ నందిమల్లఅశోక్, చిట్యాల.రాము నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాగి వేణు ను పరామర్శించి డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 14వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్)

వనపర్తి పట్టణ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగి వేణు గారికి బైక్ ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్) డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి గారు రాగి వేణు ను పరామర్శించారు.

రాగి వేణు గారికి జరిగిన ప్రమాదం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స తీసుకొని. త్వరగా కోలుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్ ,వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, వనపర్తి జిల్లా ఏఐపిసిఉపాధ్యక్షులు నాగార్జున, వనపర్తి మండల్ %చీూఖ×% అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, సీనియర్ నాయకులు రాంజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### పల్లెదవాఖానకు పరిశుభ్రత కరువు



తొలి సమయం నర్సింహులపేట అక్టోబర్ 14 : నర్సింహులపేట మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామంలో పల్లెదవాఖాన కు వైద్యం కోసం వెళ్లాలంటే వృద్ధులు,గర్భిణీ స్త్రీలు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. పల్లెదవాఖాన చుట్టూ గడ్డి,ముళ్ళ చెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి అధ్వానంగా మారింది. పెరిగిన చెట్ల కొమ్మలు,తీగలు కిటికీలోంచి దావాఖాన లోపలి గదుల్లోకి వ్యాపిస్తున్నాయి. దవాఖాన లోకి పాములు, కీటకాలు చేరే అవకాశం ఉండడంతో వైద్యానికి వెళ్లాలంటే గ్రామస్తులు భయపడుతున్నారు. అధికారులు స్పందించి పల్లెదవాఖన పరిసరాలను పరిశుభ్రం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు..

## వనపర్తి పట్టణ కుమ్మరి వీధిలో కాంగ్రెస్ బాకీ కార్డు వివరిస్తున్న బీ ఆర్ ఎస్ నాయకులు.



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 14మాజీ మంత్రివర్యులు శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి ఆదేశాలను సారం మేరకు ఈరోజు వనపర్తి పట్టణంలోనీ నాలుగవ వార్డు కుమ్మరి వీధిలో బిఆర్ఎస్ నాయకులు ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ బాకీ కార్డు(కాంగ్రెస్ బోగస్ కార్డ్) కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇస్తానన్న ఆరు గ్యారెంటీలు ఆరు హామీలను ఇవ్వకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను ఏ విధంగా మోసం చేసిందో వివరించడం జరిగింది 500 కే గ్యాస్ సిలిండర్, వృద్ధులకు, ఒంటరి మహిళకు, బీడీ కార్మికులకు ₹4,000 పెన్షన్ పెంపు, ఇంట్లో ఒకరికి కాదు భార్యాభర్తలకు ఇద్దరికీ పెన్షన్ ఇస్తాం, అదేవిధంగా దివ్యాంగులకు 6000 రూపాయలు పెన్షన్ మరియు మహాలక్ష్మి పథకం కింద గృహినికి 2500 రూపాయలు

కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ తో పాటు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తాం అదేవిధంగా రైతులకు 15 వేల రూపాయలు రైతుబంధు, కౌలు రైతులకు 12,000 వేల రూపాయలు, వ్యవసాయ ఉపాధి కూలీలకు 12 వేల రూపాయలు ,18 ఏళ్లు నిండిన మహిళా విద్యార్థులకు స్కూటీలు ,ఆటో డ్రైవర్లకు 12000 వేల రూపాయలు, విద్యార్థులకు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు ప్రజలకు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేసిందని అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కింది ఇప్పటికీ 22 నెలలు పూర్తి కావస్తున్న ఏ ఒక్క హామీ ప్రజలకు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పాభం గడుపుతుంది ఈ కాంగ్రెస్ పట్ల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పూటకో మాట అబద్ధాలు చెప్పే ఈ కాంగ్రెస్ ప్రభుత్వాని బొంద పెట్టాలని కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం ఇంటికొస్తే వార్డు ప్రజలు నిలదీయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సూర్యవంశం ముని కుమార్, సూర్యవంశం గిరి, షేక్ గౌస్, నక్క బాలస్వామి, సుగురు రామస్వామి, బాలరాజు, ఆంజనేయులు, నరేందర్ , శివకుమార్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన...మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు...

తొలి సమయం తొర్రూర్ అక్టోబర్ 14.తొర్రూరు పట్టణంలో ఆరో వార్డుకు చెందిన మంగళ పెల్లి బాలాజీ తండ్రి మంగళపెల్లి కిష్టయ్య, అదేవిధంగా మంగళపల్లి యాకయ్య, మంగళపల్లి ప్రసాద్, మంగళపల్లి రవి గార్ల తండ్రి మంగళంపల్లి చిన్న వీరయ్య మరియు రెండో వార్డుకు చెందిన లెక్కల సత్తెమ్మ గార్లు ఇటీవల మరణించగా నేడు వారి నివాసాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విచ్చేసి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారి వెంట తొర్రూర్ మండల



మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, తొర్రూర్ మండల మాజీ జెడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్, ఆరో వార్డు అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న, ధరావత్ జై సింగ్, మంగళపెల్లి ఆశయ్య, ధోనికెన కుమారస్వామి,పేర్ల జంపా, మంగళంపల్లి నాగరాజు, మంగళపల్లి (తోళ్ల )కృష్ణ, వేర్పుల రవి,మంగళపెల్లి సుధాకర్, గూడెల్లి దయాకర్, మంగళ పెల్లి స్వామి, అర్వపల్లి,ఎల్లయ్య, చంద్రయ్య, సోమయ్య ,వెంకటయ్య, మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గానికి 24 కోట్ల 30 లక్షల మంజూరు. బీటీ రోడ్లు

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషితో

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి దిశగా మరో ముఖ్యమైన అడుగు పడింది. ఎస్సీ, ఎస్టీ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధి అంశాలపై పలు ప్రతిపాదనలు సమర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని ఇటీవల పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన అభ్యర్థన మేరకు వివిధ మండలాల్లోని తాండాలు, గూడాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని తెలిపారు. దానికి సంబంధించిన 24 కోట్ల 30 లక్షల రూపాయల విలువైన ప్రభుత్వ ఉత్తర్వులు (జీ.ఓ)లి ను మంత్రి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి అందజేశారు. గతంలో 6 కోట్లు రూ, తో కుడితే మొత్తం 30కోట్ల 30 లక్షల రూ, పాలకుర్తి నియోజకవర్గానికి అందించారు..



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రి సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, మా నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాలకు ఇది అభివృద్ధి మార్గం ప్రారంభం. ఈ నిర్ణయం వల్ల తాండాల ప్రజలకు సౌకర్యాలు మెరుగుపడతాయి, రవాణా సౌలభ్యం ఏర్పడుతుంది అని పేర్కొన్నారు.అదే సందర్భంలో, ఎమ్మెల్యే పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండల కేంద్రాల్లో బంజారా భవనాల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని మంత్రి గారిని అభ్యర్థించారు. దీనిపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సానుకూలంగా స్పందిస్తూ, పాలకుర్తి నియోజకవర్గంలో గిరిజనులు అత్యధికంగా ఉన్నారు. వారి సామాజిక, సాంస్కృతిక అవసరాల దృష్ట్యా తాండాలు, గూడాలను మరింత అభివృద్ధి చేసేందుకు బంజారా భవనాలను మంజూరు చేస్తాను అని హామీ ఇచ్చారు..

పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పట్ల కొత్త ఉత్సాహం నెలకొంది. గిరిజన ప్రాంతాల్లో సౌకర్యాల పెంపు, రోడ్ల నిర్మాణం, సామాజిక మౌలిక వసతుల కల్పన వంటి అంశాల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిరంతర కృషి మరోసారి స్పష్టమైందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు..

## ఫకీర తండా లో పొలం బాట కార్యక్రమం

తొలి సమయం నర్సింహులపేట అక్టోబర్ 14 :ఈరోజు నరసింహుల పేట మండల కేంద్రంలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం పకీరతాండ గ్రామపంచాయతీ బుడ్డి తండా గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నరసింహుల పేట ఏఈ పాండు గారు మాట్లాడుతూ రైతులకు విద్యుత్ ప్రమాదాల గురించి మరియు భద్రతల గురించి వివరిస్తూ మీ యొక్క పంట పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న లైన్లు మరియు కరెంటు ప్రవహించే ఎటువంటి వైరు (లైన్) తెగిపడిన అలాగే ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫీజులు పోయిన మీ విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరు మీరు నేరుగా వేసినచో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది కనుక



ఎటువంటి అంతరాయం కలిగిన మీరు మరమ్మత్తులు చేయకుండా మీ దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరని విద్యుత్ శాఖ వారు రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు సహకరించగలరని రైతులను కోరారు ఇట్టి కార్యక్రమంలో %ూజు% పాండు, లైన్ ఇన్స్పెక్టర్ కిషన్ మరియు సిబ్బంది సుధాకర్, వెంకన్న పాల్గొన్నారు.

